"సారథి"
'మగపిశాచాలు'
వ్యాసానికి సమాధానం

# ఆడదయ్యాలి

శ్రీ తాడిమళ్ల
బసవరాజు



చాలా పత్రికలు చదివేను—ఆర్థిక, రాజకీయ, చారిత్రక విషయాలు నాకు అవసరం లేదు; కేవలం మన సంఘాన్ని గురించిన విషయాలు తెలిసికొనుటకే పత్రికల పుటలు తిరుగవేసేను.

ఒక స్త్రీ ఇంటనున్న ధనమునంతా తీసికుని, భర్తననేక కష్టనిష్ఠూరముల కెరగావించి, రంకు మగనితో లేచిపోయినదని ఒక వార్త;


భర్త క్యాంపుకి వెళ్లడం చూసి, ప్రియుని ఇంటికి రప్పించుకుని, వానితో స్వేఛ్ఛావిహారం ప్రారంభించిందొక యిల్లాలు; భర్త అకస్మాత్తుగా యింటికి వచ్చి; ఆ కాముక దొంగలను పట్టుకొని, వానిని చంపి, తాను జైలుకి పోయేను!—— ——మరొక వార్త!

ఇంకో విశేషం: దీర్ఘరోగంతో బాధపడుతున్న భర్తకి మందివ్వడానికి వచ్చిన వైద్యునితో కలిసి, మగని పేరిట పిల్లలను కన్నదొక సువాసిని;

ఇల్లాంటివే చాలా వున్నాయి!!!

ఇట్టి స్త్రీలను ఆడదయ్యాలంటే తప్పా?

స్త్రీ అగ్నిహోత్రం వంటిది; ఆమె ముందు పురుషుడు ఘృత కుంభము!



పురుషుడు, ఏకపత్నీ వ్రతుడుగా వుండాలని ఎల్లవేళలందూ కోరే స్త్రీ, రహస్యంగా వ్యభిచరిస్తుంది; తాను — మార్పుకోసం — లోలోన తహతహ లాడుతుంది.

దీన్నేమనాలీ?

ఒకతె — భర్త వ్యభిచరించుచున్నాడని అనుమానించి — తాను వ్యభిచారిణి అయినది.

— "బిడ్డలను గనుట నావంతు; వారిని పోషించుట నావంతు; — కష్టమంతయు నాదే" యని వాదించి, ఫలితము లేకపోవుటచే, మగజాతినే ద్వేషించిన దొకయపూర్వ స్త్రీ' —

— భర్త, తన సవితియందును, ఆమె సంతానమునందును ఎక్కువ ప్రేమతో వున్నాడని అనుకుని, ఒక భార్య తన సవితి పిల్లలతో నిద్రించుచుండగా, రాత్రి, తలుపులు వయిన తాళము వేసి, ఇంటికి నిప్పంటించివేసింది; —

వీరిని,

ఆడదయ్యాలంటే తప్పా?

ఎంతమంది గుమిగూడిననూ భయముండదు — కాని ముగ్గురు ఆడవాళ్లు ఏకమయితే మూడులోకాల్నీ ముంచివేస్తారని సామెత వుంది;

సృష్టికి కారణం స్త్రీ; ప్రకృతిలో, ఎక్కడచూసినా స్త్రీ పురుషజాతులు కలిసివుందట, కలిపిస్తూంది; ఇంటిని చూసి, యిల్లాలిని వూహించుకోవాలి; స్త్రీ, విద్యావినయ గౌరవగుణ సంపదతో వుండి, వివేకంగా ప్రవర్తించినట్లయితే, ఆ కుటుంబం ధన్యమౌతుంది; "కార్యేషు మంత్రీ, కరణేషు దాసీ..." అన్న ప్రకారంగా స్త్రీ నడచుకుంటే, ఆ పురుషునికి ఇంక వేరే కావలసినదేమి?

అయితే, —

కలకంఠి కంట కన్నీరొలికితే, సిరిఇంట నుండనొల్లదు: ఈ విశాల ప్రపంచంలో జరిగే దుర్మార్గపు కృత్యాలూ, అకార్యకారణాలూ, అన్నింటికీ కూడా ముఖ్య కారణాలు రెండే: —

ఆడది, డబ్బు!

పురుషుడు తాను స్వతహా మంచివాడే; స్త్రీ లేనిదే ఎవ్వడునూ చెడిపోడు; కుమార్గాలలో పడి

సంచరిస్తూన్న అంతమంది పురుషులతోనూ, అంతమంది ఆడవాళ్ళూ, కూడా వుంటారు.

పురుషుడు వ్యభిచరించటానికి కారణం స్త్రీ. స్త్రీ' పురుషుని బలవంతంపెట్టి "ఆ పండుతిను" అని బోధిస్తుంది 'ఈవ్' లాగ; అప్పటినుంచీ మానవకోటికి స్వర్గలోకం దూరమైపోయింది!

భర్తకి వుత్సాహం కలగచేస్తుంది స్త్రీ:— వానిని మోహింపచేస్తుంది; చేతనయినన్ని మార్గాలూ ప్రయోగించి, వానిని లోబరచుకొని, వానిమీద అధికారం చెలాయిస్తూ, "డంకన్ని చంపు" అని ఆజ్ఞాపిస్తుంది 'లేడీ మేక్‌బెత్తు' లాగ;—ఫలితం, సర్వనాశనము!

పురుషుని భ్రమింపచేసి "ఆ లేడిని తీసికునిరా" అంటుంది స్త్రీ సీతా అమ్మవారిలాగ!

భర్త ఎటువంటి పరిస్థితులలో వున్నా సరే, స్త్రీకి వానిమీద 'సింపతీ' వుండదు. అష్టకష్టాలూ పడుతూ తన ప్రాణాల్ని అయినా నిలుపుకోడానికి చాలినంత ఆధారం ఏమీ లేనట్టి స్థితిలోవున్న భర్త "ఎలాగో డబ్బు సంపాదించుకుని వస్తా; మన రోజులు బాగుపడినప్పుడు తిరిగి నిన్ను పోషిస్తా; అంతవరకూ నువ్వు నీ పుట్టింటిలో వుండు" అంటే, పతివ్రత అయిన స్త్రీ వాని మాటల్ని పెడచెవిని పెట్టేసి, అడవుల్లోకి కూడా భర్తను వెంబడిస్తుంది దమయంతిలాగ!!

అసలే బీదసంసారం; అందులోనూ ఆర్థికమాంద్యపు రోజులు: ఆవిడకి తెలిసివుండాలి లేకపోతే నగలు కావాలి, నాణ్యాలు కావాలి, చీరలు కావాలి, అవి కావాలి, ఇవికావాలి, అని రోజూ రాత్రి యింట్లో పోరా?

పాదం మోపటానికి తావిస్తే, పూర్తిగా చాచుకుని పడుకుంటారు స్త్రీలు; వారికి ఏమాత్రం లోకువ ఇచ్చినా పరాజయమే నిజం; స్త్రీ శక్తిస్వరూపిణి, ఆమెను సహస్రవిధాల నొక్కి పెట్టాలి పురుషుడు.

చేతనీయి, వీలయితే, రహస్యంగా, ఇంట్లోవున్న వస్తువులు అమ్ముకోవడమా?—పాడిదిట్టంగా వుంటే, పెరుగూ, పాలూ, వెన్నా మొదలైనవి; తాకపోతే తక్కినవి!—పైగా భర్త తనకి ఇస్తూన్న డబ్బుచాలక, వాని జేబులోనుంచి దొంగతనంగా డబ్బు దొంగిలించి, చిరుతిళ్లు తిని, సంసారం గుల్లచేస్తుందో సాధ్వి!

ఆ మొగుడు ఏదేనా చేసేడంటే, మరి చెయ్యడూ?

"కొడుకు బాగా వుండాలి కాని కోడలు మాత్రం ముండా మొయ్యాలి" అని కోరుకునే అత్త లున్నారు! ఆడపడుచు ఇంట్లో కాలుపెట్టేసరికి దెయ్యం పడుతుందొక వనితకి! ఆశ్చర్యం, మళ్లీ ఆవిడా ఇలా ఇల్లు దాటగానే, అలా దెయ్యం వదిలిపోతుంది!!

సవతికొడుకును ప్రేమతో చూసుకునే యిల్లాలు వుండటం చాలా అరుదు. అందుకనే కాబోలు! సవితి తల్లి ప్రేమ, అనేపదం చిరస్థాయియైపోయింది!

ఆచారపు అన్నమ్మ, మితి మీరిన ఆచారంచేత తన బిడ్డల సంరక్షణమునయినా సరిగా చూడదు. అల్లాంటప్పుడు బిడ్డలు గాలికి పుట్టి, ధూళికి పెరగాలి; మొగుడు తీర్థయాత్రలకీ, డబ్బు సంపాయించడానికీ, దేశాటనానికీ, వెడితే, ధైర్యంగా, మగని పేరిట, ధర్మసంతానాని కంటుందో పతివ్రత!

ఇది మంచిదేనా!

అరవైఏళ్ల, మూడుకాళ్ల ముసలి కామమ్మగారి బలవంతంచేత, ప్లీడరు రామయ్యగారు, తన ఎనిమిదేళ్ల అమ్మాయిని ఏనాంలో పదేళ్ల పిల్లాడికిచ్చి, పెండ్లి చేసేడు-మరి రెండేళ్లకి దాని ఫలితంగా ఆ బాలిక శ్వేతవస్త్ర కిరీటధారిణి అయింది!

ఇది ఘోరం కాదూ!!

స్త్రీలలో వోజాతి వుంది— పయోముఖవిష కుంభాలు, ప్రత్యక్ష రాక్షసులువాళ్లు—

(3-వ పేజీ తరువాయి)

మసోలినీయే దానినికూడా తీసుకోవచ్చు.

*    *    *

ప్రకాశం పంతులుగారి జీవితచరిత్ర వ్రాస్తే ఆయన రాష్ట్రీయ కాంగ్రెసు అధ్యక్షులు అవుటకు ముందు వివరాలు వొక పుస్తకముగా—

రాష్ట్రీయ కాంగ్రెస్ అధ్యక్షులు అయినతరవాతది నేటి విషయాలు యింకొక పుస్తకముగా వ్రాస్తే బాగా వుంటుంది.

***

భారతీదేవిగారు వొంగోలు జిల్లా బోర్డు సభ్యత్వానికీ జిల్లా విద్యాసంఘ సభ్యత్వానికీ రాజీనామా యీయడము చూచి సెబాస్ అని సామ్యవాదులంతా సంతోషపడుతూ వుంటే—

రాష్ట్రీయ కాంగ్రెసుకార్యసంఘము సమావేశమైయేమి చెయ్యడమూ చెప్పేవరకు ఆగాలిగాని యిలా త్వరితపడరాదని కొందరు అంటున్నారు.

—కాని ఆ నిర్ణయముకోసము భారతీదేవి గారు యెదురు చూస్తూ వుండాలంటే యీ యుగమే గడచిపోతుంది.

***

పాతచెప్పులకు పాడయిపోయిన కోడిగ్రుడ్లకు పని కలుగుతూ వుంది!

ఎవరన్నా వీటిని ప్రోగుచేసి వ్యాపారము పెడితే లాభాలు వస్తవేమో!

సత్యమూర్తిగారు తిరుచినాపల్లి వెళ్లారు ఉపన్యాసం యీయడానికి. బల్లయెక్కి శ్రోత్రియ ధోరణిని నొసటి విభూతిరేకలు కరగేలాగు ఉపన్యసిస్తూ వున్నారు. ఇంతలో నాలుగుమూలల నుండీ పాత చెప్పులవర్షం కురిసింది. చెడిపోయిన కోడిగ్రుడ్లు బులెట్సులో రివ్వు రివ్వుమంటూ వచ్చాయి.

"యూరోపియనుల వద్దకు వెళ్ళి వీరు సామ్యవాదం మీద యెందుకు అసహ్యంగా మాటాడారు, కాంగ్రెసు తలవంపులు యెందుకు తేప్రయత్నిస్తున్నారు" అని ఆకాశం మారు మ్రోగింది.

సత్యమూర్తిగారు మాత్రం సామాన్యులా; కాళ్ళకుగల మంత్రశక్తివల్ల బల్లమీదనుండి అంతర్ధానమయారు.

…    …    …

ముందువచ్చే యెన్నికల విషయములో పాతచెప్పులకు గిరాకీ తగిలేలావుంది! ఎవరన్నా పెట్టుబడిదారుడు పాత చెప్పుల వ్యాపారం చేస్తాడేమో అన్న అనుమానం వేస్తుంది.

ఔను, 'డిమాండ్' (demand) బట్టి "సప్లై" ((Supply)) కూడా యేర్పడుతుంది.

***

ఇప్పుడు ప్రజామిత్ర పక్షంవాళ్ళకి మహాగొప్ప చిక్కు వచ్చింది.

పిఠాపురంవారి ప్రజాపక్షము గురించి మాటాడుతూ "ప్రజాపక్షమేమిటి ప్రజామిత్ర పక్షమేమిటి అంతా వొకటే" అంటున్నారు అందరూ.

అనే ప్రతివాడికీ రెండూ వొకటి కాదు, అది అదే యిది యిదే అని యెలా చెప్పడం?

అయినా చల్లపల్లి రాజాగారు యీ పనిచేయడానికి ఒక ప్రాపగాండా శాఖనొకదానిని యేర్పాటుచేస్తే యెంతన్నా బాగా వుంటుందేమో!

***

పూనాలో శ్రీమతి సుభద్రా బాయితర్కుండేవారు మునిసిపలు ప్లీడరుగా నియమింపబడ్డారు. పూనాకు వున్న న్యాయవాదిని యీమె వొక్కతెయే.

ఇదే విధముగా స్త్రీలు న్యాయస్థానములలో జడ్జీలుగా నియమింపబడితే యెలా వుంటుందో?

కన్యాపహారణములు చేసేవారికీ, పసిపాపలను పెండ్లి చేసికొనే బోసిపులులకు ఘోరమైన శిక్షలు పడుతూ వుంటవేమో:

***

బొంబాయిలో మామిడిపండ్ల ప్రదర్శనము జరిగింది. ఆల్ఫానో్సజాతి మామిడిపండు ప్రపంచములో కల్లా ప్రసిద్ధిచెందిన మామిడిపండని ప్రకటింపబడింది.

ఆ సంగతిని మౌలానా సౌకతాలీ-గారిని అడిగితేగాని నిర్ణయించడానికి వీలులేదు.

***

మంచి కథలులేని ఆంధ్రులకి ఏనాటికి ముక్తి అంటున్నాడు ఆంధ్ర సత్యసాధకుడు. అవును 'వ్రాసే నలుగుర్నీ తిట్టి పోసుకునే యీ ఆంధ్రభూమికి ముక్తి ఏనాటికి?

బెజవాడలో కట్టిన సిమ్మెంటు గొడుగులు, పోలీసులుకి రక్షకన్నారుగాని, ఇప్పుడవే పోలీసులుగా నుంచుంటున్నాయి.


వాళ్లు చెయ్యటానికి అంతకంటె మంచి పని దొరకలేదూ? కోటా వేసుకుని వన్నె చిన్నెలతో వయ్యారంగా, సీతాకోక చిలుకలాగ, తయారౌతారు; మనుష్య జాతినే—ఏకంగా—నాశనం చెయ్యటం కాదూ వారు చేసేదని?

ఈర్ష్య, చూసి ఓర్వలేనితనం, ఆడుదానికి ఎక్కువ. స్త్రీ సాహసించిందంటే, ఎంతపనేనా చేస్తుంది; ఆడదాని ద్వేషం కంటె త్రాచుపాము పగ నయం; స్త్రీ పురుషుని కోరుతుంది—పొరపాటున వాడు మంచివాడై, ఒకవేళ, నిరాకరించేడా, కథ అమాంతంగా అడ్డం తిరుగుతుంది; చిత్రాంగి చిత్రచర్య తెలీదూ?

అయినా,

అర్జునుడు, విశ్వామిత్రుడు మొదలయిన వాళ్లందరి గతీ ఏమయింది?

స్త్రీలందరూ, ఇలాంటి వాళ్లే నని నేను అనటం లేదు. స్త్రీని చెరపటానికి పురుషుడు వెయ్యివిధాల ప్రయత్నిస్తాడు. స్త్రీ మంచిదయితే సరి: ఆ విడుసిగలోని పువ్వేనా వాడదు! మన బంగారం మంచిదయితే, కంసాలిని అనటం ఎందుకూ?

నల్లత్రాచు

కాటువేసి విషము క్రక్కినా
యింక నా విషానికి విరుగుడు లేదు.

నల్ల త్రాచువంటిదే-మానవునకు నిరుత్సాహము కలిగించు నీరసము. త్రాచు విషమునకు తిరుగులేకున్న లేకపోవచ్చు గాని మానవుని నీరసమునకు—నిస్సత్తువకు అదృష్టవశాత్తు విరుగుడువున్నది. అది అమృత సేవనము.

మానవుని ఆవరించు నిస్సత్తువను పారద్రోలి,
ఉష్ణరక్తమును జీవితోత్సాహము నిచ్చునది
"అమృత"

కేసరికుటీరం, మద్రాసు. ఏజంట్లు: శీతారాం జనరల్ స్టోర్సు, బెజవాడ.